సంపుటి :02 సంచిక :2010 పేజీలు :05 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

బుధవారం 15, అక్టోబర్ 2025



లొంగిపోనున్న మావోయిస్టు

## అగ్రనేత ఆశన్న?

70 మంది సహచరులతో
సీఎం ముందు సరెండర్ కు సిద్ధం

04

## ట్రాన్స్ఫర్ స్టేషన్ లో రోడ్ల నిర్మాణానికి ప్రణాళిక

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- బాలసముద్రంలో గల ట్రాన్స్ఫర్ స్టేషన్ పరిశీలన

04



ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీపై కొండా కామెంట్స్

# అసలేం జరుగుతోంది?!

### అధికార పార్టీ ముఖ్య నేతల మధ్య కొనసాగుతున్న విభేదాలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అధికార పార్టీ ముఖ్య నేతల మధ్య విభేదాలు కొనసాగుతున్న నేపథ్యంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు ఆసక్తి రేపుతున్నాయి. ప్రధానంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వరంగల్ ఏసీపీపై ఇటీవల బదిలీ వేటు వేసిన ప్రభుత్వం తాజాగా మంత్రి సురేఖ ఓఎస్డీ సుమంత్ ను టెర్మినెట్ చేయడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఇదే సమయంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పరామర్శించేందుకు బుధవారం వరంగల్ నగరానికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో మంత్రి కొండా సురేఖ కనపడకపోవడం కూడా పొలిటికల్ సర్కిల్ లో హాట్ టాపిక్ గా మారింది. ఈ క్రమంలో కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న ఘటనలను విశ్లేషిస్తే అసలేం జరుగుతుందనే టాక్ నడుస్తోంది. మొత్తానికి అధికార పార్టీ ముఖ్య నేతల మధ్య విభేదాలు రోజురోజుకీ తారాస్థాయికి చేరుతున్నట్లు కనబడుతోంది. పార్టీ అధిష్టానం జోక్యం చేసుకుంటున్నప్పటికీ నేతల మధ్య విభేదాలకు ఫుల్ స్టాప్ పడటం లేదు. మంత్రుల మధ్య కూడా గ్యాప్ పెరుగుతున్నట్లు తాజా పరిణామాల ద్వారా స్పష్టమవుతోంది.

– అక్షరదర్బార్, వరంగల్

04

- కొండా దంపతులపై ఎమ్మెల్యేల ఫిర్యాదు
- తాజాగా మంత్రులు పొంగులేటి, సురేఖ మధ్య వివాదం
- మంత్రి సురేఖ లేకుండానే మేడారం అభివృద్ధి పనులపై సమీక్ష
- ఈ క్రమంలో మంత్రి సురేఖ ఓఎస్డీ సుమంత్ పై ప్రభుత్వం వేటు
- హాట్ టాపిక్ గా మారిన తాజా పరిణామాలు



దొంతిని పరామర్శించిన

## సీఎం రేవంత్ రెడ్డి

మాధవరెడ్డి మాతృమూర్తి కాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన రేవంత్ రెడ్డి

- పాల్గొన్న రాష్ట్ర మంత్రులు పొంగులేటి, సీతక్క, అడ్లూరి, ఎమ్మెల్యేలు
- దూరంగా ఉన్న మంత్రి కొండా సురేఖ

04

## బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం

- గిర్నిబావి వద్ద రాస్తారోకో.. వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై ట్రాఫిక్ జామ్
- రేపటి తెలంగాణ బంద్‌ను విజయవంతం చేయాలని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పిలుపు

04



## రెవెన్యూకు 'కళ్లు, చెవులు' జీపీఓలే

భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో కీలక పాత్ర పోషించాలి



- కలెక్టర్ రాహుల్ శర్మ
- అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- నూతన జీపీఓలకు శిక్షణా తరగతులు

04

## భూభారతి'పై జీపీఓలకు శిక్షణ


అక్షర దర్బార్, భూపాలపల్లి : ఐడీఓసీ కార్యాలయంలో నూతనంగా నియమితులైన జీపీఓలకు భూ భారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై జీపీఓలకి దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, "జీపీఓలు గ్రామాల్లో ప్రభుత్వానికి కళ్లు, చెవులు లాంటి వారని, భూముల సమస్యలు, రైతుల ఇబ్బందులు, ప్రజల అభ్యర్థనలను గుర్తించడం వారి ప్రధాన బాధ్యత అని అన్నారు. భూ భారతి చట్టంపై పూర్తి అవగాహనతో వ్యవహరించాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 54వేల దరఖాస్తులు వచ్చాయని, వాటి పరిశీలనలో జి.పి.ఓలు కీలక పాత్ర పోషించాలని, దరఖాస్తులను క్షుణ్ణంగా, పారదర్శకంగా పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అవినీతి, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, జీపీవోలు తదితరులు పాల్గొన్నారు.











# అసలేం జరుగుతోంది?!

- అధికార పార్టీ ముఖ్య నేతల మధ్య కొనసాగుతున్న విభేదాలు
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీపై కొండా కామెంట్స్
- కొండా దంపతులపై ఎమ్మెల్యేల ఫిర్యాదు
- తాజాగా మంత్రులు పొంగులేటి, సురేఖ మధ్య వివాదం
- మంత్రి సురేఖ లేకుండానే మేడారం అభివృద్ధి పనులపై సమీక్ష
- ఈ క్రమంలో మంత్రి సురేఖ ఓఎస్డీ సుమంత్ పై ప్రభుత్వం వేటు
- హాట్ టాపిక్ గా మారిన తాజా పరిణామాలు

**అక్షరదర్బార్, వరంగల్**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అధికార పార్టీ ముఖ్య నేతల మధ్య విభేదాలు కొనసాగుతున్న నేపథ్యంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు ఆసక్తి రేపుతున్నాయి. ప్రధానంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వరంగల్ ఏసీపీపై ఇటీవల బదిలీ వేటు వేసిన ప్రభుత్వం తాజాగా మంత్రి సురేఖ ఓఎస్డీ సుమంత్ ను టెర్మినేట్ చేయడం సర్వత్ర చర్చనీయాంశమైంది. ఇదే సమయంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పరామర్శించేందుకు బుధవారం వరంగల్ నగరానికి వచ్చిన ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి పర్యటనలో మంత్రి కొండా సురేఖ కనపడకపోవడం కూడా పొలిటికల్ సర్కిల్ లో టాపిక్ గా మారింది. ఈ క్రమంలో కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న ఘటనలను విశ్లేషిస్తే అసలేం జరుగుతుందనే టాక్ నడుస్తుంది. మొత్తానికి అధికార పార్టీ ముఖ్య నేతల మధ్య విభేదాలు రోజురోజుకీ తారాస్థాయికి చేరుతున్నట్లు కనబడుతుంది. పార్టీ అధిష్టానం జోక్యం చేసుకుంటున్నప్పటికీ నేతల మధ్య విభేదాలకు ఫుల్ స్టాప్ పడటం లేదు. మంత్రుల మధ్య కూడా గ్యాప్ పెరుగుతున్నట్లు తాజా పరిణామాల ద్వారా స్పష్టం అవుతుంది.

### - ఫిర్యాదుల పర్వం

మంత్రి కొండా సురేఖ వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే ఈ నియోజకవర్గంలో కొద్ది నెలల నుంచి కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు నడుస్తుంది. పార్టీలోని ఒక వర్గానికి నేతృత్వం వహిస్తున్న నేతలు కొద్ది నెలల క్రితం మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్రావుపై పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. రాజకీయంగా కొండా దంపతులు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఆ తర్వాత మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తమ పార్టీ తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేల్లో ప్రధానంగా ఇద్దరి తీరుపై కామెంట్ చేశారు. దీంతో సదరు ఇద్దరు ఎమ్మెల్యేలు సహా మొత్తం ఐదుగురు ఎమ్మెల్యేలు కొండా మురళీధర్ రావుపై పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. కొండాపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక దశలో పార్టీలో తాము అవసరమా?, కొండా అవసరమా? అని కూడా పేర్కొన్నట్లు తెలిసింది. ఐదుగురు ఎమ్మెల్యేల ఫిర్యాదుపై పార్టీ అధిష్టానం స్పందించగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్రావు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అధికార పార్టీకి చెందిన పలువురు నేతలపై ఆరోపణలతో ఆరు పేజీలతో కూడిన లేఖను పార్టీ నాయకత్వానికి అందజేశారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అధికార పార్టీ ముఖ్య నేతల మధ్య విభేదాలు మరింత పెరిగాయి. పార్టీ అధిష్టానం కలగజేసుకున్నప్పటికీ నేతల మధ్య విభేదాలు ఎక్కడా ఆగలేదు.

### - కొండా ఓఎస్డీపై వేటు

మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మధ్య వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో మంత్రి కొండా సురేఖ వద్ద పనిచేస్తున్న ఓఎస్డీ సుమంత్ పై ప్రభుత్వం మంగళవారం వేటు వేసింది. అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్ లో సుమంత్ ను టెర్మినేట్ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంటెలిజెన్సీ నివేదికతో మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ పై తొలగింపు వేటు పడినట్లు తెలుస్తోంది. అటవీ, దేవాదాయ శాఖలో అధికారుల బదిలీలు, ఇతర వ్యవహారాల్లో ఓఎస్డీ సుమంత్ జోక్యం పెరిగిపోయిందని కొద్ది రోజుల క్రితం ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో మంత్రి పొంగులేటిపై కొండా సురేఖ ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఓఎస్డీ సుమంత్ పై టెర్మినేట్ వేటపడటం చర్చనీయాంశమైంది. అయితే సుమంత్ తొలగింపులో ఎవరి పాత్ర ఉండవచ్చనే చర్చ తెరపైకి వచ్చింది. కొద్ది నెలల క్రితం వరంగల్ ఏసీపీని కూడా ప్రభుత్వం బదిలీ చేయడం ఈ సందర్భంగా చర్చ జరుగుతుంది. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ కొద్ది రోజుల క్రితం మరణించగా బుధవారం ఎమ్మెల్యే మాధవరెడ్డిని పరామర్శించేందుకు వరంగల్ నగరానికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు పలువురు పాల్గొనగా మంత్రి కొండా సురేఖ కనపడకపోవడం కూడా రాజకీయంగా చర్చకు దారి తీసింది. విభేదాలే ఇందుకు కారణమని టాపిక్ నడుస్తుంది.

### పొంగులేటిపై ఫిర్యాదు

వచ్చే జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో సమ్మక్క సారలమ్మ మహా జాతర జరగనుంది. ఈ జాతర నిర్వహణకు ఏర్పాట్ల కోసం ప్రభుత్వం ఇటీవల రూ.150 కోట్లు మంజూరు చేసింది. కొద్ది రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం సందర్శించి రూ.150 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ నిధులతో చేసే వివిధ అభివృద్ధి పనుల కోసం ఆయా ప్రభుత్వ శాఖ టెండర్ల ప్రక్రియ చేపట్టింది. అయితే సుమారు రూ.70 కోట్ల పనులను మంత్రి పొంగులేటి తన అనుయాయులకు ఇప్పించుకున్నారని మంత్రి కొండా సురేఖ సీఎం రేవంత్ రెడ్డికి, పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు నాలుగు రోజుల క్రితం వార్తలు వెలుపడ్డాయి. ఆ తర్వాత సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరో మంత్రి దనసరి అనసూయ సీతక్కతో కలిసి మేడారంలో జాతర అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లేకుండానే ఈ సమావేశం జరిగింది. ఆహ్వానం లేకపోవడం వల్లే మంత్రి కొండా సురేఖ పొంగులేటి మేడారంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరు కాలేదని వార్తలు వెలువడ్డాయి. మేడారం అభివృద్ధి పనుల్లో సుమారు రూ.70 కోట్ల పనులను అనుయాయులకు ఇప్పించుకున్నానని మంత్రి కొండా సురేఖ తనపై చేసిన ఫిర్యాదు పట్ల కూడా మేడారం పర్యటనలో మంత్రి పొంగులేటి స్పందించారు.

# లొంగిపోనున్న మావోయిస్టు అగ్రనేత ఆశన్న?

**- 70 మంది సహచరులతో సీఎం ముందు సరెండర్ కు సిద్ధం**

అక్షరదర్బార్, భూపాలపల్లిక్రైమ్: మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు తక్కలపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేశ్ 70 మంది తన సహచరులతో ఛత్తీస్ గడ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ ముందు గురువారం లొంగిపోనున్నట్లు తెలిసింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఆపరేషన్ కగార్' తో మావోయిస్టు పార్టీ దినదినం కకావికలం అవుతుంది. మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాలరావు మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయిన 24 గంటల వ్యవధిలోనే పార్టీకి చెందిన మరో అగ్రశ్రేణి నాయకుడు ఆశన్న తన 70 మంది సహచరులతో లొంగిపోవటానికి సిద్ధం కావడంతో మావోయిస్టు పార్టీకి దెబ్బమీద దెబ్బ తగులుతున్నట్లు  విశ్లేషకులు భావిస్తున్నారు. తక్కలపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేశ్ 70 మంది పార్టీ కేడర్ తో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ సమక్షంలో ఆయుధాలతో సరెండర్ కావడానికి ఏర్పాట్లు జరిగినట్లు సమాచారం. ఇప్పటికే ఆశన్న టీమ్ రెండు ప్రత్యేక బస్సుల్లో జగ్దల్‌పూర్‌కు చేరుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో నిత్యం ఎన్‌కౌంటర్లతో దద్దరిల్లే ఆ ప్రాంతంలో పిన్‌డ్రాప్ సెలెన్స్ చోటుచేసుకుంది. రాత్రికి అక్కడే బస చేశాక ఉదయం 11 గంటలకు సీఎం ప్రెస్‌మీట్‌లో సీఎం విష్ణుదేవ్ సాయ్‌కి ఆశన్న టీమ్ తమ ఆయుధాలు అందజేసి జనజీవన స్రవంతిలో కలువనుందని సమాచారం.

# ట్రాన్స్ఫర్ స్టేషన్ లో రోడ్ల నిర్మాణానికి ప్రణాళిక

**- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

అక్షరదర్బార్, హనుమకొండ: బాలసముద్రంలో బల్దియా నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ లో గల ట్రాన్స్ఫర్ స్టేషన్ లో రోడ్ల నిర్మాణానికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం హన్మకొండలోని బాల సముద్రంలో గల సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేసి సమర్థవంతంగా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ట్రాన్స్ఫర్ స్టేషన్ లో వెహికల్  వెయిటింగ్ కు ఎంత సమయం అవుతుందని, స్వచ్ఛ ఆటో  ఒక ట్రిప్పు చెత్తను యంత్రంలోకి వేయడానికి ఎంత సమయం తీసుకుంటుందని, ప్రతిరోజు ఒక క్యాంపాక్టర్, ఒక టిప్పర్ ఎన్ని ట్రిప్పులు వేస్తుందని, రికార్డ్స్ పక్కాగా నిర్వహించాలని, చెత్త వాహనాలకు చెందిన వాస్తవ సమాచారం నమోదు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. డిస్పోజల్ సమయం సరిగా ఉందా లేదా అని కమిషనర్ ఎంక్వైరీ చేశారు.







# దొంతిని పరామర్శించిన సీఎం

- **మాధవరెడ్డి మాతృమూర్తి కాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన రేవంత్ రెడ్డి**
- **పాల్గొన్న రాష్ట్ర మంత్రులు పొంగులేటి, సీతక్క, అడ్లూరి, ఎమ్మెల్యేలు**
- **దూరంగా ఉన్న మంత్రి కొండా సురేఖ**

అక్షరదర్బార్, హనుమకొండ: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పరామర్శించారు. దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి  దొంతి కాంతమ్మ ఇటీవల మరణించగా కాజీపేట ప్రశాంత్ నగర్ సమీపంలోని పీజీఆర్ గార్డెన్ లో మాతృ యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాంనాయక్, రఘువీర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, నగర మేయర్ గుండు సుధారాణి,  ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, ఇతర ప్రముఖులు హాజరు కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తదితరులు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## హెలికాప్టర్ ద్వారా..

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని పరామర్శించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, మంత్రులు పొంగులేటి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద దిగారు. ఇక్కడ సీఎంకు మంత్రి సీతక్క, ఎంపీలు పోరిక బలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, పలువురు కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు పుష్ప గుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి రోడ్డు మార్గంలో  పీజీఆర్ గార్డెన్ లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృ మూర్తి దొంతి కాంతమ్మ మాతృ యజ్ఞం కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు మాట్లాడారు. ఎమ్మెల్యే మాధవ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించాక సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఆర్ట్స్ కాలేజి మైదానానికి చేరుకున్నారు.

## తిరిగి హైదరాబద్ కు..

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పరామర్శించిన అనంతరం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ నుంచి హెలికాప్టర్ లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి హైదరాబాద్ బయలుదేరారు. హెలిపాడ్ వద్ద మంత్రులు అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు పోరిక బలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, ఎన్పీడీసీఎల్ వరుణ్ రెడ్డి, తదితరులు వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రి వరంగల్ పర్యటన నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా, ఎమ్మెల్యే దొంతిని పరామర్శించేందుకు వరంగల్ నగరానికి వచ్చిన సీఎం పర్యటనలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రి కొండా సురేఖ కనిపించకపోవడం చర్చనీయాంశమైంది. అయితే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో ఉన్న రాజకీయ వైరం వల్లే ఆమె సీఎం పర్యటనకు దూరంగా ఉన్నారనే టాక్ వినిపిస్తోంది.



# బీసీ నినాదాలతో మార్మోగిన గిర్నిబావి

అక్షర దర్బార్, దుగ్గొండి : గిర్నిబావి సెంటర్‌లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా నిర్వహించారు. ప్రధాన రహదారిపై గంటపాటు ట్రాఫిక్ నిలిచిపోయింది, వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి.జి ల్లా అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, మండల అధ్యక్షుడు పొన్నాల మహిపాల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లపై అగ్రవర్ణులు హైకోర్టులో పెట్టిన పిటిషన్ల కారణంగా 42% రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని, ఈ వ్యతిరేకతకు బీసీలు ధర్నా, రాస్తారోకో ద్వారా ప్రతిఘటిస్తామని అన్నారు. ఈనెల 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరగబోయే తెలంగాణ బంద్ లో ప్రతీ బీసీ యువత, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




# దాడి కేసులో నిందితుల అరెస్టు

అక్షర దర్బార్, శాయంపేట : పాత కక్ష్యలను మనసులో పెట్టుకుని వ్యక్తిపై దాడి చేసిన కేసులో నిందితులను శాయంపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన చందా సుధాకర్‌పై దాడి చేసిన చందా ప్రశాంత్, చందా విజయ, ఆకుతోట జ్యోతి, ఆకుతోట పూర్ణచందర్, చింతపట్ల రాజు, చింతపట్ల కిట్టును బుధవారం అదుపులోకి తీసుకుని పరకాల కోర్టులో హాజరుపర్చినట్లు సీఐ రంజిత్ రావు, ఎస్ఐ జె.పరమేశ్వర్ తెలిపారు.

# రెవెన్యూలో విప్లవాత్మక సంస్కరణలు

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

అక్షర దర్బార్, హైదరాబాద్ : రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలను చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో  డిప్యూటీ కలెక్టర్ ల నుంచి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌లుగా పదోన్నతి పొందిన 13 మంది అధికారులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని,  అప్పుడే ప్రభుత్వ అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. సాదా బైనామాల దరఖాస్తుల పరిష్కారానికి భూభారతి చట్టంలో స్పష్టమైన నిబంధనలను రూపొందించడం జరిగిందని, దీనికి అనుగుణంగా సాదా బైనామా దరఖాస్తులను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. గత ప్రభుత్వంలో సాదా బైనామాలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించారు కానీ 2020 ఆర్వోఆర్ చట్టంలో పరిష్కారం



చూపించలేదని, ఫలితంగా 9.26 లక్షల దరఖాస్తులు పరిష్కారం కాకుండా పోయాయని మంత్రి అన్నారు. దీనిపై కొంత మంది హై కోర్టును ఆశ్రయించగా స్టే విధించిందని, దీనిపై ఇటీవల కోర్టు స్టేను తొలగించడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం ఉద్యోగులతో స్నేహపూర్వకంగా ఉంటుందని రెవెన్యూ విభాగంలో వీలైనంత వరకూ అన్ని కేడర్లలో పదోన్నతులు కల్పించడం జరిగిందన్నారు.

# ఓంకార్ జీవితం నేటి తరానికి ఆదర్శనీయం



అక్షరదర్బార్, నర్సంపేట : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఐక్య)–ఎం సీపీ ఐ(యూ) వ్యవస్థాప కుడు మద్దికాయల ఓంకార్ రాజకీయ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని ఎంసీపీ ఐ(యూ) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ అన్నారు. దుగ్గొండి మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఓంకార్ 17వ వర్ధంతి సభ ఈ నెల 17న (శుక్ర వారం) నర్సంపేట పార్టీ కార్యాలయంలో జరగనుందని తెలిపారు. ఈ సందర్భంగా "అవినీతి నేరమయ–ధనమయ రాజకీయాలకు వ్యతిరేకంగా" అనే అంశంపై సదస్సు నిర్వహిం చనున్నట్టు వివరించారు. ఓంకార్ భీమిరెడ్డి నరసింహారెడ్డి, దేవు లపల్లి వెంకటేశ్వర్లు, రావి నారాయణరెడ్డి తదితరులతో కలిసి నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని రాజాసాహెబ్ గుర్తుచే శారు. పార్టీ శ్రేణులు, మేధా వులు, యువత, కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో వర్ధంతి సభలో పాల్గొని ఓంకార్ కు ఘన నివాళి అర్పించాలని పిలుపునిచ్చారు.



# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే మురళీ నాయక్
- కేసముద్రం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అక్షర దర్బార్, కేసముద్రం: గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని మానుకోట ఎమ్మెల్యే మురళీ నాయక్ అన్నారు. బుధవారం కేసముద్రం మండలం వెంకట గిరి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి ఎమ్మెల్యే మురళి నాయక్ శంకుస్థాపన చేశారు. ఎన్ఆర్ఈజీ ఎస్ నిధుల క్రింద రూ. 20 లక్షలు మంజూరవ్వడంతో నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించి వారిలో ఆనందాన్ని చూడాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలను పాటించా లన్నారు. త్వరితగతిన భవనాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ఎంపీడీవో క్రాంతి కుమారి, ఎమ్మార్వో వివేక్ ,జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వ రరావు, మాజీ జెడ్పీటీసీ బండారి వెంకన్న,రావుల మురళీ, మాజీ పీసీసీ సభ్యులు దస్రు నాయక్,అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ దిష్టిబొమ్మ దహనం



అక్షర దర్బార్, భూపాలపల్లి : కేరళకు చెందిన యువ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆనంద్ ఆజీపై ఆర్ఎ స్ఎస్ నాయకులు లైంగిక వేధింపులు చేశారన్న ఆరోపణ లపై యూత్ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జె క్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా కేంద్రం లోని ప్రధాన కూడలిలో ఆర్ఎస్ఎస్ నాయకుల దిష్టి బొమ్మను దహనం చేశారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రసాద్, అఖిల్, తిలక్, ప్రేమ్ కుమార్, భాస్కర్, రిజ్వాన్, వినోద్, శేఖర్, శ్రీకాంత్, సాగర్, రేవంత్, రవీందర్, మల్లేష్, సంపత్, నదీమ్, సురేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వృద్ధురాలు మృతి

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన మోరే సుభద్రమ్మ ( 70) అనే వృద్ధురాలు మంగళ వారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన కుటుంబ సభ్యులు 108 ద్వారా ఆసుపత్రికి తర లించగా, చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. మృతురాలి కుమారుడు మోరే రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మొగుళ్లపల్లి ఎస్సై బొరగాల అశోక్ తెలిపారు.



# ధాన్యం దిగుబడిలో ఆల్ టైమ్ రికార్డ్

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్



అక్షర దర్బార్, భూపాలపల్లి :ఈ వానాకాలం సీజన్‌లో తెలంగాణ రాష్ట్రం చరిత్రలోనే అత్యధిక ధాన్యం దిగుబడి సాధించిందని రాష్ట్ర పౌర సరఫ రాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, ఈ సీజన్‌లో 148.03 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి రికార్డు స్థాయిలో ఉండనున్నదని చెప్పారు. అధిక దిగుబడి నేపథ్యంలో అధికారులు అప్రమ త్తంగా ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లింపులు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లతో సమన్వయం పెంచాలని సూచించారు. తర్వాత జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో సమా వేశమై, నవంబర్ మొదటి వారంలో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని చెప్పారు. వర్షాల ప్రభావం లేని ప్రదేశాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, అవసరమైన పరికరాలు ముందుగానే సిద్ధం చేయాలని ఆయన సూచించారు.



# 10 మంది పేకాటరాయుళ్ల అరెస్టు

- పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి
- రూ.50,500నగదు, 10మొబైల్స్, బైక్, కారు స్వాధీనం
- నిందితులపై కేసు నమోదు, స్టేషన్ కు తరలింపు

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని తాడిచర్ల అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న 10 మందిని టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ సీఐ రమేష్ నేతృత్వంలో నిర్వ హించిన దాడిలో, నిందితుల వద్ద నుంచి రూ. 50,500 నగదు, 10 మొబైల్ ఫోన్లు, 52 ప్లేయింగ్ కార్డులు, ఒక ద్విచక్ర వాహనం, ఒక షిఫ్ట్ డిజైర్ కారు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని చట్టపరమైన చర్యల కోసం కొయ్యూరు పోలీస్ స్టేషన్ అధికారు లకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే .. "జిల్లాలో పేకాట, బెట్టింగ్ వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను ఎట్టి పరిస్థి తుల్లోనూ సహించేది లేదని, ప్రజలు ఇలాంటి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలి," అని కోరారు.

# విధుల్లో అలసత్వం వహించొద్దు

- పురపాలక స్పెషల్ ఆఫీసర్ ఎల్. విజయలక్ష్మి




అక్షర దర్బార్, భూపాలపల్లి : భూపాలపల్లి పుర పాలక సంఘ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అధికారులు, సిబ్బందితో జిల్లా అదనపు కలెక్టర్ మరియు పుర పాలక స్పెషల్ ఆఫీసర్ ఎల్. విజయలక్ష్మి అధ్య క్షతన రివ్యూ సమావేశం జరిగింది. ఈ సమావే శంలో మహిళా సంఘాల ఏర్పాటు, సీఐజీ గ్రూపుల ఏర్పాట్లు, బ్యాంక్ లింకేజీ, వీధి వ్యాపా రులకు రుణాల మంజూరు, రికవరీ ప్రక్రియ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎల్. విజయలక్ష్మి మాట్లాడుతూ, పట్టణాల్లో రిసోర్స్ పర్సన్ల పాత్ర కీలకమని, వారు తమ విధుల్లో అలసత్వం వహించకుండా కేటాయించిన పనులను సమ యానికి పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, ఎల్‌డీఎం తిరుపతి, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆ ర్డినేటర్ వి. రాజేశ్వరి, ఏడీఎంసీ, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

# అన్వాంటెడ్ కిట్ కు భలే గిరాకీ..

- బ్లాక్ లో రూ.800 నుండి రూ.వెయ్యి వరకు..

అక్షర దర్బార్, పరకాల: పరకాల మెడికల్ షాప్ లో అన్వాంటెడ్ కిట్లకు భలే గిరాకీ ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. పెళ్లికి ముందు యువతులు, ఇప్పుడే పిల్లలు వద్దనుకున్న దంపతులు మెడికల్ షాప్ కి వెళ్తే రూ.250 ఉండాల్సిన కిట్టుకు బ్లాక్ లో రూ.800 నుండి రూ.వెయ్యి విక్రయిస్తున్నట్లు ప్రచారం జరుగు తోంది. కొన్ని మెడికల్ షాపుల్లో గ్రామస్థాయి ఆర్ఎంపీల ప్రోత్సాహంతో డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ షాప్ లు విక్రయి స్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కోసారి ఇవి వికటిస్తే యువతులు చనిపోయే ఘటనలు కూడా లేకపోలేదు. దీనిపై అధికారులు పూర్తి సమాచారం సేకరించాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అభి ప్రాయపడుతున్నారు.



# ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

అక్షర దర్బార్, కేసముద్రం : కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో బుధవారం భారత మాజీ రాష్ట్రపతి, "మిసైల్ మాన్ ఆఫ్ ఇండియా"గా పేరుపొందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.."డాక్టర్ అబ్దుల్ కలాం జీవితమే ఓ ప్రేరణ అని పేర్కొన్నారు. సాధారణ కుటుంబంలో పుట్టి, కఠిన శ్రమతో దేశానికి శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.

వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI NO.TELTEL/2022/81915